8 -11 -1991 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 62 సంచిక 44 విడిప్రతి : రు 1.50లు

Regd No. H.N.L.18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు.
ఫోన్ : 23649

# మంత్రివర్గం ముక్కలైపోయింది!

" పిల్లి మంచిదైతే ఎలుక లొకాడించిందట ". మన రాష్ట్ర ముఖ్య మంత్రి పరిస్థితి సరిగ్గా ఇలాగే వుంది. ముఖ్యమంత్రి కనుసన్నల్లో మెలగాల్సిన మంత్రులు పిల్లికి మాటకి రాజీనామా ఇస్తామని బెదిరించడం, దాంతో ముఖ్య మంత్రి సర్దుబాటు లో రగిలో వాళ్ల గడ్డాలు పట్టుకొని ప్రతిమలాడి బుజ్జగించడం పరిపాటై పోయింది. ముఖ్యమంత్రి మెతక వైఖరి మంత్రులకు అలుసుగా మారింది. ముఖ్యమంత్రిని బెదిరించనిదే తమ 'పనులు' కావన్న అభిప్రాయం బాగా ప్రబలింది. ఈ వ్యవహారాలు అధికారుల పాలిట వరంగా మారుతున్నాయి. అటు ముఖ్యమంత్రికిగాని, ఇటు మంత్రులకు గాని బాధ్యత వహించకుండా ఒకరిపై మరొకరికి చెవులు కొరుకుతూ అధికారులు ఇష్ట రాజ్యంగా రాష్ట్రాన్ని ఏలు కుంటున్నారు. ఏదైనా పనికి ముఖ్య మంత్రినో, మంత్రినో, ఎమ్మెల్యేనో ఆశ్రయింతే కంటే; ఐ.ఎ.ఎస్ అధికారిని 'పట్టు కుంటే' పని సులువుగా జరిగిపోతోంది.

జనార్దన రెడ్డి గతంలో రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు 'చురకత్తిలా' వ్యవహరించేవారు. ఆయన వస్తున్నారని తెలిస్తే నే అధికార గణం గజగజ వణికి పోయేది. ముఖ్యమంత్రి సొంత మనుషుల కంటే చెన్నారెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి కోట్ల విజయ భాస్కర రెడ్డి వర్గీయుల ప్రాబల్యం ఎక్కువగా వుండటం జనార్దన్ రెడ్డికి శిరోభారంగా వుంది.

మంత్రి వర్గం 'సమష్టి బాధ్యత'

> * కోట్ల, వై.ఎస్., చెన్నా వర్గాల మంత్రులు ముఖ్యమంత్రిని ఉడకాడిస్తున్నారు!
> * అలుసుచూసుకొని అధికార్లు ఆటలాడుతున్నారు!

పైల్లు ఎలక్ట్రిక్ రైళ్లలా పరిగెత్తేవి. అహుంరా, తీవి, అధికార దర్పం ఇప్పటి ముఖ్యమంత్రి జనార్దన రెడ్డిలో దీపం పెట్టి వెతికినా కన్పించటం లేదు. గతంలో అయితే ఏదైనా పని చేయాల్సి వుంటే అక్కడి కక్కడే నిర్ణయం తీసుకునే వారు. ఇప్పుడు సమస్యల్ని 'నాన్చడం' ఎక్కువైంది. జనార్దన రెడ్డి స్వంత బుర్రతో గాక అధికార వర్గాల సంప్రదింపులపై ఆధారపడటం వల్ల ఇలా జరుగుతోందని అను కుంటున్నారు.

రాష్ట్ర మంత్రి వర్గంలో అన్న సూత్రం ఎప్పుడో మట్టిలో కలిసి పోయింది. గ్రూపు రాజకీయాలే ప్రాధాన్యత వహిస్తున్నాయి. ముఖ్య మంత్రి ఇబ్బందిలో వున్నాడంటే కొందరు మంత్రులు స్వీట్స్ పంచిపెట్టు కునే పరిస్థితి నెలకొన్నది. చెన్నా మంత్రులు, వై.ఎస్. మంత్రులు, కోట్ల మంత్రులు, జనార్దన మంత్రులు ఇలా మంత్రి వర్గం నాలుగు ముక్కలుగా విడి పోయింది. ఇందులో ఎవరికి ఏ విన్న

- కొరవ 10పేజీలో

## పద్మవ్యూహం లో అభిమన్యుడి చందంగా వుంది పరిస్థితి!

# వై.ఎస్. పై ఉమ్మడిపోరు!

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పయనిస్తున్న తీరుకు కడప పార్లమెంట్ ఉప ఎన్నిక అద్దం పడుతున్నది. కడప ఎన్నిక ఏ పరిస్థితులలో జరుగుతున్నదో అందరికీ తెలిసిందే ! కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలకమైన నాయకుడు రాజశేఖర రెడ్డి. ఆయన రాజకీయ భవిష్యత్‌ను పాడు చేయడానికే మొన్నటి సాధారణ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థి పాత్ర ద్వారా పోలింగు నిలిపి వేయాల్సిన పరిస్థితి తెచ్చారు. ఆ ఎన్నిక జరిగివుంటే రాజశేఖర రెడ్డి కేంద్రమంత్రి

> * పార్టీ నడి సముద్రంలో వదిలేసింది :
> * ప్రభుత్వం వెనుకనుంచి పొడుస్తున్నది!

అయివుండేవారు. పోలింగు నిల్చిపోవడంతో ఆయన రాజకీయ జీవితం చాలా మలుపులు తిరిగింది. అప్పటి వరకు ముఖ్యమంత్రి కి స్నేహితుడుగా వున్నవాడు కాస్తా శత్రువుగా మారిపోయాడు. ఆ ఆవేశంలో ఉడుకు మిడుకుగా వ్యవహరించి కొన్ని పొరపాట్లుచేసి వివాదాస్పదుడైనాడు. కురుక్షేత్రంలో అభిమన్యుడ్ని పొడిచి నట్లు అందరు నాయకులూ తలొక పోటు పొడిచారు. ఆ ఉమ్మడి దాడి ఫలితమే పులి వెందలద్వారా అసెంబ్లీలోకి రావడానికి చేసిన ప్రయత్నం విఫలం కావడం.

ఎంత వివాదాస్పదుడైనప్పటికీ , ఎందరికి శత్రువుగా మారినప్పటికి రాష్ట్ర రాజకీయాలలో రాజశేఖర రెడ్డి ప్రాధాన్యతను ఎవరూ తీసి ప్రక్కన పెట్టలేరు. అటువంటి నాయకుడు ఎన్నికల బరిలో వున్నపుడు పార్టీ పరంగా సహాయ సహకారాలు అందజేయడం కనీసధర్మం. కాని ఇటు పిసిసి గాని, అటు కాంగ్రెస్ ప్రభుత్వం కాని రాజశేఖరరెడ్డిని పట్టించు కోవడం లేదు ఎన్నికవారంరోజుల లోగా పూర్తి కావస్తున్నా రాష్ట్ర నాయకులెవరూ అటుతొంగిచూడలేదు. ఆర్థిక పరమైన సహాయం అసలు అందించలేదు. కడప ఎన్నిక రాజశేఖరరెడ్డి వ్యక్తిగతంగా పరిష్కరించుకోవాల్సిన సమస్య అన్నట్లు వదిలేశారు.

అయితే తెలుగు దేశం పార్టీ మాత్రం ఈ ఎన్నికను అంత తేలికగా తీసుకోవడం లేదు. ఏమి చేసైనా సరే రాజశేఖరరెడ్డిని ఓడించాలని ... పట్టుదల మొత్తం రాష్ట్రంలోని ... బలగాలన్నింటినీ కేంద్రీకరిస్తున్నారు. రౌడీ రంగమ్మ వేషంలో రేణుకా చౌదరి కడపలో కూర్చుని తొడతట్టి సవాళ్లు చేస్తున్నది. పత్రికా ప్రకటనలకు పరిమితంలేదు. కిరాయి పైటర్లను గ్రామాలకు తీసుకవెళ్లి భయపెడు తున్నారు ఎన్నిక నిల్చిపోతుందనే భయంతో రాజశేఖరరెడ్డి పక్షీయులు మౌనం వహించే కొద్దీ, వీరి ప్రేలాపనలకు

- కొరవ 10పేజీలో



మద్రాసులో ప్రముఖ వ్యాపారస్తులు శ్రీ పోలంరెడ్డి ఈశ్వరరెడ్డి గారి మనుమరాలు ( శ్రీ పోలంరెడ్డి రఘునాథరెడ్డిగారి కుమార్తె) సౌభాగ్యవతి సుమలత;
గూడూరు శ్రీ ముంగరవెంకటకృష్ణారెడ్డిగారి కుమారుడు, ఇంజనీరింగ్ పట్టభద్రుడు,శ్యాంవినైల్స్ లిమిటెడ్‌లో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్న రమేష్‌రెడ్డి వివాహం 1.11.1991 తేది నెల్లూరు టౌన్‌హాలులో అశేష బంధుమిత్ర జన సందోహంతో వేడుకగా జరిగింది.

CROWN-TV
With Technical assistance from NEC Japan
CARRINA
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్ ఇండియన్ బ్యాంక్ ఎదురుగా ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్ 5428

# NELLORE FINANCE CORPORATION

*THE LEADING HOUSE OF FINANCIERS OF THIRTY YEARS STANDING*

## GREETS

its customers ,Depositors and well wishers and extends to them a happy Dipavali

Please note the Change in our address from 15 /1 1/91

**OPPOSITE TO SRI VENKATESWAR KASTHURBA KALA-KSHETRA - POLICE OFFICE ROAD, NELLORE - 524003**

PHONES : 23270
: 23470

GRAMS : J A Y V E E
P.O. BOX : 40

# నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్

30 ఏండ్ల అనుభవంగల ఆర్థిక సహాయదారులు

★

మా ఖాతాదారులు , డిపాజిటర్లు మరియు శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు .

15.10.91 తేది నుండి మా ఆఫీసు గాంధీనగర్ నుండి నెల్లూరు - 524003
పోలీస్ ఆఫీస్ రోడ్, దర్గామిట్ట, శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రము ఎదురుగా
మా స్వంత భవనము లోకి మార్చబడినది

ఫోన్ : 23270
23470

నెల్లూరు - 524 003
గ్రామ్స్ : J A Y V E E
పోస్ట్ బాక్స్ : 40.

# పులికాట్ సరస్సు లీజుకు మళ్లీ ప్రయత్నం?

పులికాట్ సరస్సులోని అమూల్యమైన సంపదను అనుభవించడానికి విదేశీ త్రితం మద్రాసుకు చెందిన ఒక ప్రముఖ పారిశ్రామిక సంస్థ చేసిన విఫలప్రయత్నాన్ని ఇప్పుడు తిరిగి పునః ప్రారంభించినట్లు తెలుస్తున్నది. పులికాట్ సరస్సులో మత్స్య సంపదతో పాటు, విస్తారమైన ఖనిజ సంపద కూడా వుంది. ఉప్పు సున్నపురాయి. సముద్ర రసాయనాలు, మినరల్స్‌కు సంబంధించిన పరిశ్రమలు పెక్కింటికి ఈ సరస్సు ముడిపదార్థాలు సరఫరా చేయగల్గుతుంది. ఈ ఉద్దేశంతోనే ఆముద్య తడలో తెల్ల సిమెంట్ కర్మాగారం స్థాపించడానికి ప్రయత్నించారు. ఎందువల్లనో ఆ ప్రతిపాదన అప్పుడు మూలపడింది. ఆతర్వాత మద్రాసుకు చెందిన సవేరా సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థకు 11860 ఎకరాలు లీజుకు ఇచ్చేందుకు 1980 లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కాని అందుకు స్థానికుల నుంచి ప్రతిఘటన ఎదురు కావడం, స్వాత్తు అనాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం చేసుకోవడంతో లీజు ఉత్తర్వు రద్దు చేశారు. ఎన్‌టిరామారావు ప్రభుత్వహయాంలో అనాటి రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఈ ప్రయత్నాన్ని తిరగత్రోడాడు. అయితే ఎన్‌టి రామారావు అందుకు నిరాకరించాడు.

ఇప్పుడు తిరిగి లీజు పైలు నడక ప్రారంభించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

తరతరాలుగా నీటి మడుగున దాగి వృధాగా పడివున్న ప్రకృతి సంపదను వెలికి తీసి, పారిశ్రామికాభివృద్ధికి ఉపయోగపెట్టడం సంతోషించదగిన విషయం. అయితే ఇన్నివేల ఎకరాల భూమిని ఒక పారిశ్రామిక సంస్థకు ధారాదత్తం చేసేటప్పుడు, అది ప్రజలకు, లేదా రాష్ట్ర ప్రగతికి ఎంత వరకు ఉపయోగపడుతుందో పరిశీలిస్తున్నారా అన్నదే ప్రశ్న. ఈ భూములు లీజుకు తీసుకునే సంస్థ వాటిని పరిశ్రమల స్థాపనకు ఉపయోగపెడుతుందా లేక వనరుల అమ్మకంతో లాభపడదలుస్తున్నదా, అన్నది కూడా పరిశీలించాలి. అసలు ఒకే ఒక పారిశ్రామిక సంస్థకు ఇన్నేసివేల ఎకరాలు ఇవ్వడం అవసరమా?

ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించే ముందు, పులికాట్ సరస్సులో ఏ ఏ ఖనిజాలు లేదా మినరల్స్ ఎంతెంతమేర లభ్యమౌతున్నాయో, వాటి ఆధారంగా ఏ ఏ పరిశ్రమలు స్థాపించే అవకాశం వుందో అధ్యయనం చేసి, ఆ తర్వాత భూముల లీజు సంగతి తలపెట్టడం మంచిది. అపారమైన ప్రకృతి వనరులు వృధాగా పడివుండడం ఎంత అన్యాయమో, వాటిని ఒక్కరికి ధారాదత్తం చేయడం కూడా అంతేనేరం. నిజంగా పరిశ్రమలు పెట్టేవారెవరో గుర్తించి, వారి కవసరమైనంత మేర మాత్రం భూమి కేటాయిస్తే, పులికాట్ సరస్సు తీరగ్రామాలు బాగుపడతాయి.

## * జిల్లా వార్తలు *

### రెడ్డి పాళెం దుర్మరణం

కొడవలూరు మండలం రెడ్డిపాళెం గ్రామరైతు, సతత ఖద్దరు ధారి, పరోపకారి, పెద్దమనిషి శ్రీ కాకుటూరు చంద్రశేఖరరెడ్డి సతీమణి రమణమ్మ (50) 27 తేది ఉదయం దుర్మరణం పాలైనారు. వానకు నానిన వంట ఇంటిగోడలు కూలి పోడడంతో లోపలున్న ఆమె అక్కడే మరణించారు. వారి కుటుంబానికి మాసానుభూతి

### వరిగొండ యోగ్యతాపత్రాలు

తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో సాక్షరతా పథకం క్రింద చదువునేర్చిన 170 మంది అభ్యాసకులకు హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ పి. ధర్మయ్య యోగ్యతా పత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీమతి యు. శ్రీదేవమ్మ. శ్రీమతి జి. శేషమ్మ పాల్గొన్నారు.

### గూడూరు ఆర్‌టిసి బస్సుల్లో గొడుగులు

గూడూరు డిపో ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణం చేయాలంటే చేతిలో గొడుగువుండి తీరాల్సిందే నంటున్నారు. ప్రయాణికులు. మరీ సైదాపురం రూట్‌లో ప్రయాణించే ఒక బస్ అయితే వాన చినుకు బయటపడదట. మొత్తం ఉరుసే. పైగా అద్దాలు వుండవు. పైనుంచి కారే నీళ్లకు గొడుగులు పట్టుకుంటాం, ప్రక్క నుంచి ఈడ్చేకొట్టే జల్లులకు వళ్లంతా తడిసి పోతున్నదే. దాన్ని ఎట్లుకాపాడు కోమంటారని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికులు. గూడూరు ఆర్‌టిసి డిపోలోనూ ప్రయాణికులు పలు అగచాట్లు పడుతున్నారు. ఏ బస్సూ టైంకు బయలుదేరదు. బస్ రెడీగా స్టాండులో వున్నా - డ్రైవర్ లేదనో, కండక్టర్ రాలేదనో గంటల పర్యంతం ప్రయాణికుల ఓర్పు పరీక్షిస్తారు. విచారణ కేంద్రంలో సరైన సమాధానం చెప్పేవారేవుండరు.

ఆర్‌టిసి రీజినల్ ఛైర్మన్ స్వంత ఊర్లోనే ఇంత అధ్వాన్న స్థితా? ప్రకాశరావు గారూ - గమనించండి !

### రాపూరు వానలు రైతులకు మేలు; రోడ్లకు చేటు

వరసబెట్టి వారం రోజులు విడవకుండా కురిసిన వానలకు రాపూరు తాలూకాలోని చెరువులన్నీ నిండాయి. కొండవాగు ఉధృతంగా పారుతున్నది. రైతులు సంతోషంగా వున్నారు. అయితే ఈవాన పుణ్యమా అని రోడ్లు నాశనమై పోయాయి. కొత్తపేటలో రోడ్డు బురద మడుగువలె తయారైంది. బాలికల హాస్టలు భవనం ఉరుస్తున్నది. బాలికలు వానల్లో పాపం నిద్రలేకుండా గడిపారు.

సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రికార్డులు తడిసిపోయాయట. ట్రెజరీ ఆఫీసుకూడా ఉరుస్తున్నదట. *


"ఓం శ్రీ సాయిరాం"

# శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ నిర్మాణం

(షిర్డిలో నున్న బాబా మందిర నమూనాలతోటి)

నెల్లూరు నుండి పొదలకూరుపోవు రోడ్డు నానుకొని మునిసిపల్ హద్దునుండి 3 కిలోమీటర్ల దూర ప్రాంతమున, సోమశిల రహదారి ప్రక్కన, పడమర ప్రాంతమున ,సింహపురి పబ్లిక్ స్కూలు ఉత్తర ప్రాంతమున, శ్రీలక్ష్మి నృసింహస్వామి ఆలయ పర్వత ప్రాంత సన్నిధి ఈశాన్య భాగమున, వాస్తుకు వీలుగా నెల్లూరు చెరువు, తూర్పు భాగమున నారాయణ వనం పద్మావతీ కాలనీ నివాస స్థలములు, దక్షిణ భాగమున ప్రభుత్వ జీడిమామిడి తోటలు, దానిని అనుకొని పొదలకూరు రోడ్డు ప్రక్కన 420 ఎకరములలో నిర్మింపబోవు విమానాశ్రయము, వీటి అన్నిటికీ మధ్యలో నిర్మాణం, మరియు సమర్థ సద్గురు శ్రీషిర్డి సాయిబాబా వృద్ధుల సంక్షేమ నిలయం, భక్తులు నివసించుటకు నలుబది రెండు గదులు, భోజన వసతి సౌకర్యములతోటి వైద్యసౌకర్యములు, మరియు భక్తియుత వినోద సౌకర్యములతో నిర్మాణము శ్రీవారి కాలనీలో జరగనున్నది.

## వృద్ధులకు శుభవార్త

ఆర్యా,

55 సంవత్సరముల తర్వాత జీవిత శేషమును ప్రశాంతముగా భగవంతుని సాన్నిధ్యంలో గడపదలిచినవారు, జీవిత భాగస్వాములను కోల్పోయిన ఒంటరి వారు, లేక వృద్ధ దంపతులు, రిటైరయిన ఉద్యోగులు, మేధాసంపత్తి ధన సంపత్తి కలిగి యథోచితంగా తమ జీవితాలను బాబా సేవలో గడపదలచిన మహనీయులకు శుభవార్త. శ్రీ వారి కాలనీ, నారాయణవనం, పద్మావతి కాలనీ యజమానులు మరియు శ్రీషిర్డి సాయిబాబా వృద్ధుల సంక్షేమ నిలయ సంస్థ గౌరవాధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ అయిన బి. గంగాధర రెడ్డిగారి పర్యవేక్షణలో **18.11.91 కార్తీక మాసము, సోమవారము, ఏకాదశి పర్వదిన శుభ ముహూర్తమున ఉదయం గం 8 నుండి 10 గంటలలోపు భూమి పూజ.** పవిత్ర గంగా మాత పూజ గావించదలచిరి భక్తులందరునూ సదరు కార్యక్రమమునకు, పవిత్ర స్థలమునకు విచ్చేసి ఆశీర్వదించవలసిందిగా ప్రార్థించు చున్నాను.

ఈ శుభకార్యము తదుపరి సంస్థ పూర్తి వివరాలను మనవి చేసుకొన గలవాడను.

ఇట్లు, శ్రీషిర్డి సాయిబాబా సేవలో

చేవూరు వెంకటరమణయ్య

రిటైర్డ్ బి.డి.ఓ. శ్రీ ద్వారకానిలయము, జిల్లాపరిషత్ కాలని, నెల్లూరు.

## ప్రచారానికి పడే పాట్లు ఎన్నో!

# ప్రేక్షకులకు కొబ్బరి బోండాం ఫ్రీ!

డిసెంబర్ 4 న రాజేంద్రప్రసాద్ నటించిన "కొబ్బరి బోండాం" చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ మేనకా థియేటర్‌లో ప్రేక్షకులకు ఉచితంగా కొబ్బరి బోండాలు సరఫరా చేయడానికి ఆ చిత్రాన్ని కృష్ణాజిల్లాకు కొనుగోలు చేసిన శ్రీ శక్తి పిక్చర్స్ నిర్ణయించారు.

"ఏడుకొండలస్వామి" చిత్రం ప్రదర్శింపబడే ప్రతి థియేటర్‌లో శ్రీవారి విగ్రహాన్ని ఉంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### సంయుక్తా మూవీస్ చిత్రాలు

"దానవ చట్టం, ప్రజా శత్రువు" అనే చిత్రాలను నిర్మించదలచినట్లుగా సంయుక్తా ఫిలిమ్స్ లిమిటెడ్ ప్రమోటర్ డాక్టర్ ఎం. తిరుపతి రెడ్డి తెలియజేశారు. పై పేర్లకు తగ్గ కథలను తమ కార్యాలయానికి పంపితే, పరిశీలిస్తామని కూడా తెలియజేశారు. ఈ సంస్థ తిరుపతివద్ద తలపెట్టిన స్టూడియోకి స్థలం ఎంపిక జరిగింది.

### అంగవైకల్యం పొందినవారికి మోహన్ బాబు విరాళం

"అసెంబ్లీ రౌడీ" విజయోత్సవంలో అంగవైకల్యం పొందిన వారి సహాయార్థం రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందజేయడానికి నటుడు మోహన్ బాబు నిర్ణయించాడు.

## మద్రాసు సినిమా వార్తలు

### నన్నపనేని రాజకుమారితో సినిమా

ఆమధ్య కావన వర్ధుల సాంస్కృతిక కార్యక్రమాంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా నటించిన నన్నపనేని రాజకుమారికి తను తీయబోయే చిత్రంలో చక్కని వేషం ఇస్తానని సహజకవి, నిర్మాత మల్లెమాల సుందరరామిరెడ్డి ఇటీవల తెలియజేశారు.

### చడీ చప్పుడూ లేకుండా "సామ్రాట్ అశోక్"

సెప్టెంబర్ 12 న ముహూర్తం. షాట్‌లో చాణక్యుడుగా ఎన్.టి.రామారావు నటించగా తొలిషాట్ ఆయన తనయుడు బాలకృష్ణ దర్శకత్వం వహించారు. ఇప్పుడు రామారావు సామ్రాట్ అశోకుని పాత్రధరిస్తూ, తానే దర్శకత్వమూ వెలువుతున్నారు. అశోకుని పాత్రను బాలకృష్ణ అయిష్టతను వెల్లడించినందువల్ల కలిగిన పరిణామమేమో ఇది. పైగా ఎన్.టి.ఆర్ రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూపొందించిన "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రానికి విస్తృతమైన ప్రచారం జరిగింది. ఓవర్ ఎక్స్‌పెక్టేషన్ వల్ల విడుదలైన ఆ చిత్రం బెడిసికొట్టింది. అంతేతవేమో ఎన్.టి.ఆర్ ఇప్పుడు "సామ్రాట్ అశోక్" చిత్రం గురించి అట్టే పెదిమమెదపడం లేదు ఫిబ్రవరి నాటికి షూటింగ్ పూర్తవుతుందట. ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూద్దాం

ఎన్.టి.ఆర్ ప్రధాన పాత్రను నిర్వహిస్తూ, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వాణీ విశ్వనాథ్, డాక్టర్ భానుమతీ రామకృష్ణ, బి. సరోజాదేవి, లక్ష్మి, మోహన్‌బాబు, కైకాల సత్యనారాయణ, గుమ్మడి, రంగనాథ్, ధూళిపాళ ప్రభృతులు నటిస్తున్నారు. ఎం.ఎస్. విశ్వనాథం సంగీత దర్శకుడు. ఎన్.టి.ఆర్. చాణక్యుడుగా నటిస్తున్నట్లు తెలుస్తోంది.

### "హలో డార్లింగ్ ! లేచి పోదాం !"

స్వర్గీయ దేవులపల్లి కృష్ణశాస్త్రి మనుమరాలు, చిత్రకారుడు బుజ్జాయి కూతురు రేఖతో లేచి పోయి చివరికి పెళ్ళాడిన నరేష్ సమర్పణలో రాజీ ఫిలిమ్స్ వారు నిర్మించే చిత్రానికి పై పేరు పెట్టడం యాదృచ్ఛికంగా ఉంది.

### "శ్రీ రామభక్త హనుమాన్"

"ఏడుకొండలస్వామి" చిత్రం అనంతరం "శ్రీ రామభక్త హనుమాన్" చిత్రాన్ని బాపు దర్శకత్వంలో నిర్మించడానికి వడ్డే రమేష్ నిశ్చయించారు. "మన హీరోల డేట్స్ కోసం నానా యాతనలు పడలేక ఏడుకొండలస్వామిని నమ్ముకుని ఆయన పై చిత్రం తీశాను. ఈ చిత్రం మద్రాసులో తయారైనందున సబ్సిడీ వగైరా లేకపోయినా, అదనపు సుంకం విధించకుండా ఉండేలా చూడాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, సినిమా టోగ్రఫి మంత్రికి, ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి విజ్ఞప్తులను పంపి నెలరోజులైనా ఇంతవరకు సమాధానం రాలేదు. అన్నారు వడ్డే రమేష్.

### చిరంజీవి సరసన నగ్మా

"నిప్పురవ్వ" చిత్రంలో బాలకృష్ణ గని కార్మికుడుగా నటిస్తూంటే, దేవి ఫిలిం ప్రొడక్షన్స్ 9 వ చిత్రంలో చిరంజీవి కార్మికుడుగా నటిస్తున్నాడు. ఈయన సరసన నాయికగా బొంబాయినుంచి దిగుమతి చేసుకున్న నగ్మా నటిస్తోంది.

## తెలుగు తెరపై కసుమూరు దర్గా మహిమ

"సుమారు రెండువందల ఏళ్ళ క్రితం ఏ పరదేశం నుంచో గూడూరు సమీపంలోని కసుమూర్ వచ్చి, భాష తెలియని ఊళ్ళో పశువులతోనూ, గొర్రెలతోనూ మాట్లాడ్తూ, మహిమలు చూపుతూ, ఆపదలో ఉన్నవారిని ఆదుకుని ఆరాధ్యదైవమై సజీవసమాధి పొందిన కసుమూర్ వలి షిర్డీ సాయిబాబాలాగా పీడిత ప్రజానీకానికి అండగా ఉండే దేవదూత. ఈ నాటికీ ఆయన మహిమలు చవిచూసిన వారున్నారు. జాతి మతాలకు అతీతుడైన సర్వశ్రేయోభిలాషి కసుమూర్ వలి మహిమలు భక్తిపారవశ్యం కల్గే రీతిలో చిత్రీకరిస్తున్నారు" అన్నారు. ఎస్. గోపాలరావు. ఈయన సినిమాస్కోప్‌లో నిర్మిస్తున్న పై చిత్రంలో జగన్‌మోహన్, శాంతి, మాస్టర్ రఫీక్ ఆదిగా గల వారు పాల్గొంటున్నారు. మస్తాన్‌బాబు ప్రధాన పాత్రధారి ఛాయ: దశరథరామ్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎస్. ఎ. షరీఫ్

**జమీన్ రైతు చందా**
సంవత్సరానికి : రూ 75/- లు
అర్ధ సంవత్సరము : రూ 40/- లు



# ఉత్తరక్రియలు

మాతండ్రి

## సామంతు వెంకురెడ్డిగారు

**29.10.91 తేది మంగళవారం స్వర్గస్థులైనారు.**

**వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.**

## పెద్దకర్మ

**14.11.91 తేది గురువారం**

మినగల్లు గ్రామంలో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియ గోరుతాము.

| కుమారులు | కోడళ్ళు |
|---|---|
| సామంతు రాఘురామిరెడ్డి | సుదర్శనమ్మ |
| సామంతు సుబ్బారెడ్డి | సీతారామమ్మ |

మరియు మనుమలు, మనుమరాండ్రు

## రకరకాల ఆగాల గందరగోళం

# సర్పయాగం

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఒకరిని మించి ఒకరుగా మన దర్శకమహాశయులు పోటీ పడుతున్నారు - మంచి చిత్రాలు నిర్మించడంలో కాదు; ఊహించరాని హింస, బీభత్సం చూపించడంలో! చూడసహించరాని పచ్చిశృంగారాన్ని చూపటంలో! ఆపోటాపోటీలో పరుచూరు బ్రదర్సుదర్శకత్వంలోను, రచనలోను తయారైన సురేష్ ప్రొడక్షన్సువారి "సర్పయాగం" చిత్రం దీటుగా నిలుస్తుంది.

"సర్పయాగం" చిత్రంలో చాలా రకాల ఆగాలు చోటుచేసుకుంటాయి. ద్వంద్వార్థాలు మాటలు, పాటల ఆగం, విద్యాసాగర్ నేపథ్య సంగీతం ఆగం, కాలేజీ పిల్లల ర్యాగింగు ఆగం, రౌడీ ముఠాలశపథాల ఆగం, హాస్పిటల్లో డాక్టర్ల సర్పం ఆగం, మానభంగాల ఆగం, ముఖ్యంగా పచ్చిబెత్తురు విచ్చలవిడి శృంగారాల ఆగం చిత్రం ఆద్యంతం వుంటుంది.

దీనికంతా ఒక విచిత్రమైన కారణముంది. వేణుగోపాల్ అనే పేరుమోసిన డాక్టరు కూతురు అనుపమ ఆత్మహత్యచేసుకొని చనిపోతూ తనను మానభంగం చేసిన నలుగురు యువకులను నువ్వే స్వయంగా చంపి తన సమాధి ప్రక్కనే వారినీ సమాధిచెయ్యమని తండ్రికి జాబువ్రాసి పెట్టుంది. అనుపమను మానభంగం చెయ్యటానికి మరో విచిత్రమైన కారణం వుంది. ఆమెతో కాలేజీలో చదివే ఫణి ఆమెను ప్రేమిస్తాడు. పెళ్ళికాకముందే ఆమెను కామిస్తాడు. అతని కోరిక తీర్చనందుకు ఫణి ఆమె పై పగబూని మరో ముగ్గురు రౌడీకాలేజీ కుర్రవాళ్ళతో కలసి ఆమెను తరిమి తరిమి మానభంగం చేస్తాడు. ఆ నలుగురిలో ఒకతను మంత్రికొడుకు. ఒకతను గూండానాయకుడు కాళితమ్ముడు. అనుపమకోర్కెప్రకారం ఆమెతండ్రి వేణుగోపాల్ కాళిముఠాకు ప్రత్యర్థులైన ఒక నాయకురాలి ముఠా సాయంతో నలుగురినీ నాలుగు రీతుల్లో గొడ్డళ్ళతో నరికి కత్తులతో పొడిచి చంపుతాడు. చివరన హంతకుడుగా ఉరిశిక్షననుభవిస్తాడు.

కథలో సావధానంగా వినివేర్చుకోతగిన సారాంశం ఏమీలేదు. కాకపోతే హత్యలు ఎన్నిరకాలుగా, ఏ ఏ విధాలుగా చెయ్యవచ్చు అనేది నేర్చుకోవచ్చు. ఇందులో మానభంగాలు కాలేజీ కుర్రవాళ్ళే చేశారు కాబట్టి, వీటిని చూసి కాలేజీ స్టూడెంట్సు ప్రాక్టికల్సులోకి దిగొచ్చు. టాప్‌లెస్, బాటంమైనస్ ఆడవాళ్ళను ఈ చిత్రంలో కన్నుల విందుగా చూడొచ్చు. టాప్‌లెస్ అంటే వక్షోజాలమీద పైటలేకపోవటం, బాటం మైనస్ అంటే నడుంమీద చీరలేకపోడటం. అనుపమపాత్రను, గూండానాయకురాలి పాత్రను, డాక్టరు ఇంట్లో పనిమనిషిపాత్రను ఎక్కువగా బాటం మైనస్‌గా చూపి ఎక్కువ అసభ్యతను సృష్టించారు. ద్వంద్వార్థపుమాటలు, పాటలు వీటికి బాగాజతయ్యాయి. నడిరోడ్డుమీద హత్యతో ప్రారంభమైన ఈ చిత్రం ఆతర్వాత ఎంతో పచ్చిబెత్తురుకు విచ్చలవిడి శృంగారానికి స్థావరమవుతుంది. వీటిరెంటిని అభిలషించేవారికి ఈ చిత్రం ఆమోదయోగ్యమవుతుంది. అసలు ఒక పద్ధతినిర్మాత డి. రామానాయుడు ఈ చేదు ఎలా అనుమతించాడని?

డాక్టర్ వేణుగోపాల్‌ను హంతకుడిగా బోనులో నిలబెట్టిన కోర్టుసీను బాగుంది. అక్కడ డాక్టర్ వాదనా బాగుంది. పురాణయుగంలో పరీక్షిత మహారాజుకోసం ఆయనకుమారుడు జనమేజయుడు సర్పయాగం చేసి పదునాలుగుభువనాల్లో వున్న సర్పాలను నశింపజేసిన విధంగా తనకూతురి ఆత్మశాంతికోసం సర్పయాగంచేసి ఆమెను మానభంగం చేసి ఆమె ఆత్మహత్యకు గురైన విషసర్పాల్లాంటి యువకులను చంపాను అంటాడు డాక్టర్.

ఆసుపత్రిలో డాక్టర్‌గా సరేష్, వేణుగోపాల్ ఇంట్లో వంటవంతులుగా బ్రహ్మానందం ద్వంద్వార్థపు మాటలతో పాటలతో బాగా నవ్వించారు.

ఎన్నో విజయాలను సాధించాలనేతపనతో ముందడుగు వేసి తెలుగు సినిమారంగాన్ని జయించిన నిన్నటి హీరో శోభన్‌బాబు నటన వద్దనుకొని మరలా కార్యరంగంలోకి దిగి పరిస్థితుల ప్రభావంతో పచ్చిహంతకుడుగా మారిన డాక్టర్ వేణుగోపాల్ పాత్రలో ఏలోపాలనూ లేకుండా తృప్తికరంగా హత్యలు చేశాడు. ధన్యోస్మి. కొత్తనటుడు శ్రీనివాసవర్మ ఫణి పాత్రలో చలాకీగా నటించాడు. కాలేజీ పిల్ల అనుపమగాను, గూండానాయకురాలుగాను, డాక్టర్ ఇంట్లో పని మనిషిగాను నటించిన తారామణులు క్షణ క్షణం, ప్రతిక్షణం, అనుక్షణం టాప్‌లెస్ గాను, బాటమ్ మైనస్‌గాను కనిపించటంలో బహునేర్పరులనిపించుకున్నారు. ఒక సినిమా షూటింగులో ప్రమాదానికిగురై నడవలేని స్థితిలో వున్న మంచినటుడు నూతన ప్రసాద్‌కు అదే రకం పాత్ర ఇచ్చి అతని బాధాహృదయాన్ని బహిర్గతంచేశారు.

ద్వంద్వార్థపు పాటలు వ్రాసిన సి. నారాయణరెడ్డికి కృతజ్ఞతలు, యస్. గోపాలరెడ్డి ఫొటోగ్రఫీ చూడతగింది.

---

## ప్రకటన

ఇందుమూలమున యావన్మందికి తెలియచేయడమేమనగా ఈక్రింది షెడ్యూలు దాఖలా భూములలో కొత్తూరు గ్రామకాపురస్థుడు గుమ్మడి చినదోయిరెడ్డికి కుటుంబ పంపకములో దరిమిల్లా 30/5/1973 పంపక అగ్రిమెంటు ద్వారా ఖాయముకాబడిన రీత్యా జీవితహక్కు మాత్రముకలదు. ఏలాటి వరాధీనములు చేసినను చెల్లనేరవు. షెడ్యూల్ రిమైండరు ఈక్రిందివానికి చెందును.

ఇందుకూరుపేట రిజి॥ కొత్తూరుగ్రామంలోని 178 పట్టా సర్వే347/2 E/1 0.10 346 IDF 0.21,0.24,0.02 సెంట్లు 345/1 F,G,H లో 0-11, 0-10, 0.53 సెంట్లు 346 G,H,I లో 0.02,0.24 0.03 సెంట్లు 347/1B 0.25 సెంట్లు 347/2F,G లో 0.-11, 0.09 సెంట్లు 345/2A లో 0.23 సెంట్లు 347/2 A/2లో A.11 సెంట్లు 345/1 B&A లో 0.30 సెంట్లు కుల్లు 12-88 సెంట్లు.

కొత్తూరు
4.11.91

ఇట్లు
గుమ్మడి గోపాలరెడ్డి

---

# ఉత్తరక్రియలు

మాతల్లి

## బొబ్బా సరస్వతమ్మగారు

(దామరమడుగు)

**3.11.91 తేది ఆదివారం స్వర్గస్థురాలైనది.**

**ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము**

## ఉత్తరక్రియలు

**12.11.91 తేది మంగళవారం – శిలాప్రతిష్ఠ**

**13.11.91 తేది బుధవారం – శిలోద్యాసన (పెద్దకర్మ)**

దామరమడుగు గ్రామంలో మాస్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

బొబ్బా దయాకరరెడ్డి – కుమారుడు ; బొబ్బా శ్రీదేవమ్మ –కోడలు

కుమార్తెలు – అల్లుళ్ళు

యస్.స్వరాజ్యమ్మ– వెంకటరెడ్డి
Executive Engineer, N.H. R & B.

యం. యమునమ్మ – వెంకురెడ్డి
అసిస్టెంట్ మేనేజరు F.C.I. VIJAYAWADA

# ఉత్తరక్రియలు



మాతండ్రి

## ఆరుగుంట దశరథరామి రెడ్డిగారు

(ఆడిటర్ దశరథరామి రెడ్డిగారు)

3.11.1991 తేది ఆదివారం స్వర్గస్థులైనారు.

ఉత్తరక్రియలు

12.11.91 తేది మంగళవారం - నిలుపు

13.11.91 తేది బుధవారం - పెద్ద కర్మ (ఎత్తురేవు)

14.11.91 తేది గురువారం - బ్రాహ్మణ బియ్యాలు

నెల్లూరు దర్గామిట్ట , శ్రీ కస్తూరిదేవి విద్యాలయం ఎదురుగా

మా స్వగృహమున జరుగును.

బంధు మిత్రులు తెలియ గోరుతాము.

## - ఆరుగుంట హరకిషోర్ రెడ్డి

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore